క్లుప్తంగా

దత్తాత్రేయుడికి తైలాభిషేకం

ఆకివీడు: స్థానిక దత్త క్షేత్రంలో దత్తాత్రేయ జయంతి ఉత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఉత్సవ విగ్రహాలకు తైలాభిషేకం చేశారు. అనంతరం దత్త కల్యాణం అంగరంగ వైభవంగా చేశారు. ఆలయంలో దత్తాత్రేయ హోమం, ప్రత్యేక పూజలు, 16 కాగడా హారతులు స్వామికి అర్పించారు. రాత్రి స్వామి పవళింపు సేవ చేశారు.

ఏసుక్రీస్తు జననం మహోన్నతం



పెదపేట చర్చిలో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ఉండి: ఏసుక్రీస్తుని జననం మహోన్నతమైనదని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మంగళవారం ఉండి, నక్కరాజు గుంట చర్చిల్లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలకు క్రిస్మస్ శుభకాంక్షలు తెలిపారు. ప్రపంచమంతా క్షేమంగా ఉండాలని క్రైస్తవులు నిరంతరం ప్రార్థనలు చేస్తుండటం సంతోషదాయకమన్నారు. సర్పంచ్ కమతం సౌజన్య, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ, కరిమెరక శివనాగరాజు, చిట్టూరి రత్నరాజు, కమతం బెనర్జీ, అంగర రాంబాబు పాల్గొన్నారు.

పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా అరుణకుమారి



పీవీఎల్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న అరుణ కుమారి

ఆకివీడు: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా పశ్చిమ గోదావరి జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పళ్లెం అరుణ కుమారి ఎంపికయ్యారు. మంగళవారం పెంటపాడులో జరిగిన కార్యక్రమంలో సంస్థకు ఎనిమిది మంది డైరెక్టర్లలో తను ఒకరినని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజును ఆమె మర్యాద పూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. పశువుల అభివృద్ధికి, పాడి పరిశ్రమవృద్ధికి తోడ్పడాలని పీవీఎల్ తనకు సూచించారని చెప్పారు. కార్యక్రమంలో సిద్ధాపురం సర్పంచ్ చిట్టిబాబు, ఉప సర్పంచ్ ఇందుకూరి నారాయణరాజు, మాజీ సర్పంచ్ జంపన సత్యనారాయణరాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కిళ్లి రామకృష్ణ, పళ్లెం పండు పాల్గొన్నారు.

ఆటల పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

భీమవరం: జిల్లాస్థాయి ఇంటర్‌పాలిటెక్నిక్ ఆటల పోటీల్లో భీమవరం సీతా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు వివిధ బహుమతులు గెల్చుకుని ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ రామకృష్ణ మంగళవారం చెప్పారు. పోటీల్లో విజేతలను అభినందించిన సందర్భంగా విలేకరులకు వివరాలను వెల్లడించారు. ఈ నెల 19వ తేది నుంచి మూడు రోజులపాటు తాడేపల్లిగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో నిర్వహించిన ఉమ్మడి పశ్చిమగోదావరి స్థాయి పోటీల్లో 11 కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఈ పోటీల్లో సీతాపాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు 100, 200 మీటర్ల వ్యక్తిగత పరుగుపందెం, లాంగ్‌జంప్, హైజంప్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. అలాగే బాలికల అథ్లెటిక్స్ విభాగంలో ఎ.గౌతమి వ్యక్తిగత ఛాంపియన్‌షిప్‌ను సాధించిందన్నారు. బాలికల అథ్లెటిక్స్ విభాగంలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కూడా తమ కళాశాల విద్యార్థులు సాధించారని ప్రిన్సిపాల్ రామకృష్ణ చెప్పారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ జె.ప్రసాదరాజు, ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ జీబీఎస్ కుమార్‌రాజు తదితరులు అభినందించారు.

వేంద్ర అగ్రహారంలో ఉద్రిక్తత



నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

పాలకోడేరు: వేంద్ర అగ్రహారం గ్రామంలో మంగళవారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. గ్రామంలో ఉన్న 4.67 ఎకరాల విస్తీర్ణం గల చెంబుడి చెరువు ఆక్రమణలకు గురైందని, సుమారు 45 మంది వరకు ఇళ్లు, భవనాలు నిర్మించుకున్నారని గ్రామానికి చెందిన కడలి దుర్గారావు అనే వ్యక్తి హైకోర్టుకు ఫిర్యాదు చేశారు. కోర్టు ఆదేశాల మేరకు మంగళవారం ఆక్రమణలు తొలగించేందుకు అధికారులు సమాయత్తమయ్యారు. ఆక్రమణదారులు అడ్డుకోవడంతో వచ్చే నెల 10 వరకు సమయం ఇస్తున్నట్టు అధికారులు హామీ ఇచ్చారు. దీంతో ఉద్రిక్తత సద్దుమణిగింది.

క్రీడల పండుగ 'ఆడుదాం ఆంధ్ర'

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు



ఉండి : జెడ్పీ హైస్కూల్‌లో క్రీడలను ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు



వీరవాసరం: క్రీడాకారులకు వాలీబాల్‌ను అందిస్తున్న ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు

ఆకివీడు: గ్రామీణ క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని వేదికగా ఉపయోగించుకోవాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. స్థానిక అయిభీమవరం రోడ్డులోని అకాడమీ ప్రాంగణంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఆయన ప్రాంభించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలు క్రీడా కోర్టులను పీవీఎల్‌తో పాటు నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే రసూల్‌బీబీ ప్రారంభించారు. పీవీఎల్ మాట్లాడుతూ క్రీడల్ని ప్రోత్సహించడం, నైపుణ్యాన్ని వెలికితీయడం, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, ఏఎంసీ చైర్మన్ ఎస్కే రసూల్‌బీబీ, ఏఎంసీ మాజీ చైర్మన్ మోటుపల్లి గంగాధరరావు, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి రమేష్, నగర పంచాయతీ వైస్ చైర్మన్ వంగా జ్యోత్స్న, విప్ పడాల శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు మోటుపల్లి కుమారి, కట్టా రవీంద్రనాథ్ ఠాగూర్, నిమ్మల నాగు, గేదెల అప్పారావు, తిరుమారెడ్డి మాదవి, దొడ్డి జగదీష్, ఎండీ జక్కీ, గుండుగొలను సావిత్రి, నాయకులు శిరపు శ్రీను, ఎండీ ఆలీ, కుంచాడ బాబ్జీ, ఎస్కే హుస్సేన్, నాగరాజు, మోటుపల్లి రాజు, కమిషనర్ జి.కృష్ణమోహన్, ఎంఈఓ ఏ.రవీంద్ర పాల్గొన్నారు.

● ఆకివీడు సిద్ధాపురం హైస్కూల్‌లో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్ని జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు (యండగండి శ్రీను), ఎంపీపీ కఠారి జయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ కందుల వాణి, తహసీల్దార్ విజయలక్ష్మి, సర్పంచ్‌లు చిట్టిబాబు, రామరాజు, నాయకులు కఠారి కేశవరావు, ఇందుకూరి నారాయణరాజు, బుజ్జి, గురుదాసు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

● ఆకివీడు మండలం చెరుకుమిల్లిలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను సర్పంచ్ నందమూరి ప్రకాశం ప్రారంభించారు. తొలుత గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సొసైటీ మాజీ అధ్యక్షుడు దాట్ల బోసురాజు మాట్లాడుతూ క్రీడలతోనే యువతకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. యువకులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడాకారుల జీవితాల్లో వెలుగు

ఉండి: ఆడుదాం ఆంధ్ర గొప్ప కార్యక్రమమని, దీని ద్వారా ఎంతో మంది క్రీడాకారుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. ఉండి సెంటర్ నుంచి జెడ్పీ హైస్కూల్ వరకు విద్యార్థులు, ప్రజలు, అధికారులతో ఆయన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి ఆడుదాం ఆంధ్ర పోటీలను స్థానిక హైస్కూల్లో పీవీఎల్ ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి శుభాకాంక్షలు తెలిపారు. నిస్వార్థంగా ప్రజల కోసం పాటుపడే ముఖ్యమంత్రి మన జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జీవీకే మల్లికార్జునరావు, సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్ వర్మ, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణ రాజు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, జెడ్పీటీసీ రణస్థుల కనకదుర్గా మహంకాళి, రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, ఆకివీడు మున్సిపల్ చైర్‌పర్సన్ జామి హైమావతి, ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు, రణస్థుల మహంకాళి, జి.సుందర్‌కుమార్, వేగేశ్న వెంకట్రాజు, పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, కరిమెరక మల్లికార్జున, కమతం బెనర్జీ, బొచ్చా అచ్చారావు, కరిమెరక శివనాగరాజు, గలావిల్లి ధనుంజయ, సూరవరపు వెంకటాచార్యులు, అంగర రాంబాబు, రాయి సతీష్, శేషాద్రి శ్రీను, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

● ఉండి మండలం యండగండిలో ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను సర్పంచ్ గోగులమండ చిన కృష్ణమూర్తి ప్రారంభించారు. యువత, క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఈ కార్యక్రమం వేదికని ఆయన అన్నారు. మండల లీగల్‌సెల్ కన్వీనర్ జి.సుందర్‌కుమార్, సచివాలయ అధికారులు, వాలంటీర్‌లు, సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ఆడుదాం ఆంధ్ర

కాళ్ల: క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని రూపొందించారని జెడ్పీటీసీ పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజులు తెలిపారు. కాళ్ల మండలం ఏలూరుపాడు, జువ్వలపాలెం, కలవపూడి, మాలవానితిప్ప, కాళ్ల, కోపల్లె, బొండాడ హైస్కూళ్లలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం మంగళవారం అట్టహాసంగా ప్రారంభించారు. కాళ్ల, కోపల్లె హై స్కూళ్లలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంపీపీ, జెడ్పీటీసీలు ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. క్రీడా ప్రతిభను గుర్తించి అంతర్జాతీయ వేదికలపై పోటీపడేలా యువతను తీర్చిదిద్దటమే ఆడుదాం ఆంధ్ర లక్ష్యమన్నారు. మాలవనితిప్పలో గ్రామ సర్పంచ్ సాగిరా సుబ్బరాజు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ ముందుండాలి

పాలకోడేరు: విద్యార్థులు క్రీడల్లో కూడా ముందుండాలని ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోందని ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు అన్నారు. పాలకోడేరు మండలంలోని హైస్కూళ్లలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. వేంద్ర, పాలకోడేరు హైస్కూల్లో చంటిరాజు క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఎంపీడీఓ కాకర్లమూడి నాగేంద్ర కుమార్, సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, సచివాలయ కార్యదర్శులు పోలయ్య, మహాలక్ష్మి, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, సర్పంచులు ఇంజే టి.మరియమ్మ, కడలి నాగేశ్వరి, భూపతిరాజు సత్తిబాబు, వేణు దొరబాబు, రాంబాబు, బండి సత్యనారాయణ, కేసుబోయిన వెంకటేశ్వరరావు, పాలా చిన్న, ఎంపీటీసీలు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం

వీరవాసరం: క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, ఉత్తేజం ఏర్పడతాయని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు (బాబు) తెలిపారు. వీరవాసరంలో మంగళవారం నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువ క్రీడాకారులను గుర్తించి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసి రాష్ట్ర, జాతీయస్థాయిలో మెరిసేలా చేయాలనే సదుద్దేశంతో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇటువంటి ఎన్నో కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. వీరవాసరం మండలంలోని ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వీరవాసరం, రాయకుదురు, కొణితివాడ, అండలూరు, మత్స్యపురి గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణాల్లో ఆటల పోటీలు పెద్ద ఎత్తున నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ కె.జ్యోతి, సత్యనారాయణ, కడలి ధర్మారావు, చికిలే మంగతాయారు, గెద్దం భారతి, నూకల కనకారావు, బిసెట్టి లక్ష్మి,నాగరాజు శ్రీనివాసరాజు, కందుల సురేష్, బొల్లంపల్లి శ్రీనివాస్, వీరవల్లి శ్రీనివాస్, దాసరి మహాలక్ష్మి, కోడె వరలక్ష్మి, పోలిశెట్టి సత్యనారాయణ, గూడూరు ఓంకారం, వీరవల్లి కనక ఉషా రాణి, బోను జోష్ణదేవి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే దేహ దారుఢ్యం

భీమవరం అర్బన్: క్రీడలతో దేహ దారుఢ్యం పెరగడంతో పాటుగా మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలంలోని గొల్లవానితిప్ప గ్రామంలో మంగళవారం ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పేరిచర్ల విజయ నరసింహరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర క్రీడల పోటీలు ద్వారా 47 రోజుల పాటు గ్రామ, మండల, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించి రూ. 12 కోట్ల బహుమతులు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, ఏఎమ్‌సీ మాజీ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ తిరుమాని ఏడుకొండలు, సర్పంచ్ చిల్లే వెంకటేష్, గుద్దటి వెంకట రామారావు, గుద్దటి సత్యనారాయణ, పెనుమాల నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే కొత్తపూసలమర్రు, దొంగపిండి, గూట్లపాడు, రాయలం, కొమరాడ, ఎల్‌వీఎన్‌పురం, అనాకోడేరు, తాడేరు, బేతపూడి, తుందుర్రు, పెదగరువు, దిరుసుమర్రు, యనమదుర్రు, వెంప తదితర గ్రామాలలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి.

ప్రతిభను వెలికితీయడానికే ఆడుదాం ఆంధ్ర

భీమవరం: అంతర్జాతీయస్థాయి క్రీడాకారులకు నెలవైన జిల్లాఖ్యాతిని నేటి తరం యువత ఆడుదాం ఆంధ్రతో మరింత ఇనుమడింపచేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి పిలుపునిచ్చారు. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను మంగళవారం భీమవరం లూథరన్ హైస్కూల్ గ్రౌండ్‌లో కలెక్టర్ ప్రారంభం సందర్భంగా ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు. జిల్లాలో క్రీడాకారుల సంఖ్య పెరగడం ఆనందదాయకమన్నారు.జిల్లా వ్యాప్తంగా 47 రోజులపాటు నిర్వహించే వివిధ క్రీడల్లో నమోదు చేసుకున్న జట్లు ఐదు దశల్లో జరిగే పోటీల్లో మెరుగైన ప్రదర్శనతో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధిస్తాయన్నారు. పోటీలకు ప్రభుత్వం మంచి నాణ్యతకలిగిన క్రీడాకిట్స్ అందుబాటులో ఉన్నాయని గ్రామీణ ప్రాంతాల్లో సైతం క్రీడల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను గుర్తించడమేగా ఆడుదాం ఆంధ్రా నిర్వహణ లక్ష్యమని కలెక్టర్ ప్రశాంతి వివరించారు. కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో కె శ్రీనివాసులురాజు, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాలాధికారి కెసిహెచ్ అప్పారావు, మునిసిపల్ కమిషనర్ ఎం.శ్యామల, తహసీల్దార్ వై.రవి కుమార్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వర రావు, వైఎస్సార్ సీపీ నాయకులు ఏఎస్ రాజు, గూడూరి ఉమాబాల, తోట బోగయ్య, చెల్లబోయిన సూర్యప్రకాష్, కోడే యుగంధర్, పాలవెల్లి మంగ, నల్లం రఘుబాబు, బలే ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.



ఆకివీడు : సిద్ధాపురం జెడ్పీస్కూల్‌లో ఆడుదాం ఆంధ్రలో పాల్గొన్న జెడ్పీటీసీ, ఎంపీపీ



కాళ్ల: కోపల్లె హైస్కూల్లో ఆడుదాం ఆంధ్రలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



పాలకోడేరు : వేంద్రలో క్రీడాకారులకు బ్యాట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ చంటిరాజు



భీమవరం అర్బన్ ఆడుదాం ఆంధ్ర క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు

రంగా సేవలు చిరస్మరణీయం



ఆకివీడు : మాదివాడలో రంగా వర్ధంతిలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



కాళ్ల : ఏలూరుపాడులో రంగా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం



భీమవరం: పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఆకివీడు: దివంగత వంగవీటి మోహన రంగారావు సేవలు చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు. స్థానిక మాదివాడలోని రంగా విగ్రహం వద్ద మంగళవారం ఆయన వర్ధంతి సభ కౌన్సిలర్ నిమ్మల నాగు ఆధ్వర్యంలో నిర్వహించారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ మోటుపల్లి గంగాధరరావు, కౌన్సిలర్లు నిమ్మల నాగు, కట్టా రవి, గేదల అప్పారావు, నాయకులు కుంకట్ల దానయ్య, శిరపు శ్రీను, యర్రా కేశవ, మోటుపల్లి రాజు, రామాంజనేయులు, పాపోలు చిన్నా, చందన ప్రభాకర్, డీవీ రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఏలూరుపాడులో రంగాకు నివాళి

కాళ్ల: మండలంలోని పలు గ్రామాల్లో వంగవీటి మోహనరంగా 35వ వర్ధంతి కార్యక్రమం మంగళవారం రంగా అభిమానులు ఘనంగా నిర్వహించారు. కాళ్ల, ఏలూరుపాడు, దొడ్డనపూడి, సీసలి, పెదఅమీరం, తదితర గ్రామాల్లో రంగా విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. రంగా చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో చిన్నాపరపు రాంబాబు, వక్కపట్ల హరిబాబు, నారిన నాగు, నల్లగచ్చు నాగార్జున, సూదాబత్తుల వంశీ, యాళ్ల రవికుమార్, జనసేన, టీడీపీ, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

భీమవరంలో..

భీమవరం: దివంగత నేత వంగవీటి మోహనరంగ రాజకీయ, సామాజిక పరంగా అందరి మనస్సులో శాశ్వతంగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని రాధా రంగ మిత్ర మండలి జిల్లా గౌరవాధ్యక్షుడు ఉండపల్లి రమేష్ నాయుడు, అగ్గిశెట్టి సిడ్నీ, బొర్రా బాలాజీ, చెన్నమల చంద్రశేఖర్ అన్నారు. వంగవీటి మోహనరంగ వర్ధంతి సందర్భంగా భీమవరం తాలూకా ఆఫీసు రోడ్డులోని రంగ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. ముందుగా రంగ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వృద్ధులు, పేదలకు పండ్లు, దుప్పట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది బోకూరి విజయరాజు, బండి రమేష్, వేణురాజు తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భీమవరం: మున్సిపల్ కార్మికులకు సమస్యలను తక్షణం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాజారామ్మోహన్‌రాయ్ డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ కార్మికుల రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న సమ్మెలో భాగంగా భీమవరం మున్సిపాలిటీలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సీఐటీయూ ఏఐసిటియు జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బి.వాసుదేవరావు, బంగారు పెద్దిరాజు, నీలాపు రాజు, బంగారు వరలక్ష్మి, ఎం అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

వీరవాసరం: మండలంలోని బాలేపల్లిలో ఉన్న శ్రీ నూకాలమ్మ పల్లాలమ్మ శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల ఆలయ పునర్నిర్మాణ వార్షికోత్సవ కార్యక్రమం సోమవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. గ్రామంలోని ఆడపడుచులంతా ప్రత్యేకంగా సూదర ప్రాంతాల నుంచి వచ్చి అమ్మవారిని దర్శించి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం చేపట్టారు.

కొత్త చట్టాలను రద్దు చేయాలి

భీమవరం: ప్రజల ఆస్తులకు భద్రత లేని కొత్త భూహక్కుల చట్టాలను వెంటనే రద్దు చేయాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. భీమవరం కోర్టు అవరణలో మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు దీక్షలు చేపట్టారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపీ రమణారావు, కార్యదర్శి పాకా రమేష్, ఉపాధ్యక్షుడు బంటుమిల్లి కృష్ణ, కోశాధికారి వి అశోక్ బాబు, జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ నీలతి రమేష్ పాల్గొన్నారు.

వికసిత్ భారత్‌పై అవగాహన

ఉండి: వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉండి పంచాయతీ కార్యాలయం వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి, డీపీఓ జీవీకే మల్లికార్జునరావు మాట్లాడుతూ కేంద్రం పథకాలపై కేంద్ర ప్రభుత్వం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కేంద్ర నుంచి రాష్ట్ర ప్రజలకు అందుతున్న పథకాలపై అవగాహన కలిగి ఉండాలని బీజేపీ నాయకులు అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బీహెచ్ శ్రీనివాసవర్మ, జిల్లా డీపీఆర్సీ కోఆర్డినేటర్ ఎన్ ఎడ్వర్డు, ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎ.కొండలరావు, సర్పంచ్ సౌజన్య పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే గ్రామాల అభివృద్ధి



దుంపగడపలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ఆకివీడు: గ్రామాల అభివృద్ధికి మళ్లీ జగన్ మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలు అందరిపైనా ఉందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. ఆకివీడు మండలం దుంపగడప గ్రామంలో రెండు ప్రాంతాల్లో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్ల నిర్మాణానికి మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ గ్రామంలో ఇళ్ల స్థల పట్టాలు దివంగత నేతలు వైఎస్ రాజశేఖరరెడ్డి, పాతపాటి సర్రాజుల హయాంలో పేదలకు ఇచ్చారని గుర్తుచేశారు. వాటిని గ్రామస్తుల చేతికి అందకుండా పెత్తందారులు అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే ఇళ్ల స్థల పట్టాలిచ్చి, ఇళ్ల నిర్మాణానికి రూ.1.80 లక్షలు సాయం అందజేస్తామని పీవీఎల్ చెప్పారు. గడపగడపకు నిధులు రూ.20 లక్షలతో బోసురాజుకాలనీ, తిమ్మరాజు కాలనీ, పల్లెపాలెంలో సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మించామని వివరించారు. మరో రూ.20 లక్షలతో రెండు సీసీ రోడ్ల నిర్మాణం త్వరలో చేపడతామన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు కొట్టు మాణిక్యాలరావు, సర్పంచ్ ముద్దే విశ్వేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ ఎస్కే రసూల్‌బీబీ, మోటుపల్లి గంగాధరరావు, కేశిరెడ్డి మురళి, నంద్యాల సీతారామయ్య, అంబటి రమేష్, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి కురెళ్ల పౌలు, కోయ అయ్యన్న, చింతలపాటి సీతారామరాజు, పిన్నమరాజు సన్నీ, రామిశెట్టి సూరిబాబు, మద్దా సుధాకర్, తవిటినాయుడు, కవిటం సుబ్రహ్మణ్యం, శంకర్, వెంకటేశ్, అంజి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.